పత్రికాప్రకటన కాకినాడ, నవంబర్ 6, 2018.

జిల్లాలో సి గ్రేడ్‌లో ఉన్న 1293 స్వయం సహాయ సంఘాలను ఏ, బి గ్రేడులకు మార్చుటకు చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా డిఆర్‌డిఏ పిడిని ఆదేశించారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో డిఆర్‌డిఏ అధికారులతో ఆ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపైన కలక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 85,431 స్వయం సహాయ సంఘాలకు గాను 43876 ఎ గ్రేడ్‌లోను, 40,071 బి గ్రేడ్‌లోను ఉన్నాయని, బి గ్రేడులో ఉన్న సంఘాలను ఏ గ్రేడుకు మార్చుటకు చర్యలు చేపట్టాలని కలక్టర్ ఆదేశించారు. అలాగే సి గ్రేడ్‌లో ఆగస్టులో 1250 సంఘాలు ఉండగా సెప్టెంబరుకు 1293ను పెరిగాయని 43 సంఘాలు సి గ్రేడ్‌లో పెరగాయని, సి గ్రేడు నుండి బి గ్రేడ్‌కి మారాలని సి గ్రేడ్ పెరగడానికి గల కారణాలు తెలియజేయాలని డిఆర్‌డిఏ పిడినికలక్టరు ఆదేశించారు. క్రొత్తగా సంఘాలు ఏర్పడం వలన సి గ్రేడ్ సంఘాలు పెరిగాయని వీటన్నిటిని ఎ, బి గ్రేడ్ సంఘాల్లోకి మార్చుటకు చర్యలు చేపడతామని పిడి కలక్టరుకు వివరించారు. జిల్లాలో ఉద్యానవన మొక్కలు నాటే పనులు పూర్తయినందున సర్వైవల్ పనులు పూర్తికి చర్యలు చేపట్టాలని కలక్టర్ డిఆర్‌డిఏ పిడిని ప్రశ్నించారు.ప్లాంట్ సర్వైవల్ కాప్చరింగ్ పనులు పూర్తి చేసి సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు . ఎఫ్‌టిఓలు 66.61 శాతం అప్‌లోడ్ చేయడం జరిగిందని , నూరు శాతం అప్‌లోడ్ చేసి సకాలంలో చెల్లింపునకు చర్యలు చేపట్టాలని కలక్టర్ డిఆర్‌డిఏ అధికారులను ఆదేశించారు.

చంద్రన్న బీమాకు సంబంధించి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు. కాల్ సెంటర్‌కు 5619 దరఖాస్తులురాగా, 101 క్లైయిమ్స్ వివిధ కారణాల వల్ల తిరస్కరించడం జరిగిందని, ఇందులో 4,498 క్లైమ్స్‌ను ఇన్సురెన్స్ కంపెనీ పరిష్కరించిందని, 922 క్లైయిములు పురోగతిలో ఉన్నాయన్నారు. 98 క్లైయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, ఇందులో పంచాయతీ శాఖలో 44 క్లైయిములు మరణ ధృవపత్రాలు జారీలో పెండింగ్‌లో ఉన్నాని వీటిని వెంటనే మంజూరు చేయాలని కలక్టరు జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. చంద్రన్నపెళ్ళి కానుకకు సంబంధించి 7,573 రిజిస్టర్ కాగా, 7546 పరిశీలించి అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. 3586 మందికి ఇప్పటి వరకు 1195.45 లక్షలు పెళ్ళి కుమార్తె ఎక్కౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. సామర్లకోట మండలం గొంచాలలో పంచాయతీ సెక్రటరీ డిజిటల్‌కీ రిలీజ్ చేయనందున క్లైయిమ్ పెండింగ్‌లో ఉందని డిఆర్‌డిఏ పిడి తెలుపగా, వెంటనే కీ రిలీజ్ చేయాలని పంచాయతీ సెక్రటరీకి కలక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి మధుసూదన రావు, మెప్మాపిడి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )